పదవ తరగతి పరీక్షల్లో సుంకరి సుశాంత్ ప్రతిభ

97 శాతం మార్కులు సాధించిన అరకు విద్యార్థి

విశాలాంధ్ర - అరకులోయ : విశాఖపట్నం జిల్లా సరిపల్లి భాష్యం పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న అరకు కు చెందిన విద్యార్థి సుంకరి సుశాంత్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను కన బరిచాడు. ఇటీవల విడుదల చేసిన పదవతరగతి పరీక్ష ఫలితాల్లో సుశాంత్ 600 మార్కులు గాను 581 (97 శాతం) మార్కులు సాధించి అందరి మన్ననలను అందుకున్నాడు. కాగా సుంకరి సుశాంత్ తండ్రి సుంకరి దశరథ్ అరకులోయలో జర్నలిస్టుగా పని చేస్తున్నారు. జర్నలిస్ట్ దశరథ్ తనయుడు సుశాంత్ 10 వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 97 శాతం మార్కులు సాధించడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు, జర్నలిస్టులు విద్యార్థి నిని అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి బంగారు భవిష్యత్తును పొంది , అరకులోయకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సుశాంత్ కు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

నాడు వైసీపీ అభ్యర్థులు... నేడు కూటమి అభ్యర్థులు

పాడేరు అసెంబ్లీకి ఈశ్వరి, అరకు పార్లమెంటుకు గీత

విశాలాంధ్ర - చింతపల్లి : నాడు వైసిపి పాడేరు శాసనసభ, అరకు పార్లమెంటు అభ్యర్థులుగా పోటీ చేసి విజయం సాధించి చట్ట సభలలో అడుగుపెట్టిన గిడ్డి ఈశ్వరి, కొత్త పల్లి గీత లు నేడు కూటమి అభ్యర్థులుగా అవే స్థానాల నుంచి పోటీ చేస్తున్నారు. నాడు వైసిపి ఎమ్మెల్యే, ఎంపీలుగా గెలుపొందిన వీరు వివిధ కారణాల చేత ఆ పార్టీని వీడి గిడ్డి ఈశ్వరి తెదేపాలో, కొత్తపల్లి గీత బిజెపిలో చేరారు. నేడు తెదేపా జనసేన బిజెపి పార్టీలు కూటమిగా ఏర్పడి 2024 సార్వత్రిక ఎన్నికలకు వెళ్తున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ పాడేరు శాసనసభ అభ్యర్థిత్వం గిడ్డి ఈశ్వరికి కేటాయించగా అరకు పార్లమెంటు స్థానాన్ని బిజెపి అభ్యర్థి కొత్తపల్లి గీత కు అవకాశం కల్పించారు. నాడు వైసీపీ తరుపున పోటీ చేసి సమన్వయంతో విజయం సాధించిన వీరిరువురు మరలా నేడు కూటమి అభ్యర్థులుగా అవే స్థానాల నుంచి పోటీ చేస్తూ తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

మండల పరిధిలో పలు పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచిపుట్టు మండల పరిధిలోగల 15 వివిధ పాఠశాలల్లో పదోతరగతి 402 పబ్లిక్ పరీక్షల్లో రాయగా 360 మంది ఉత్తీర్ణులు అవ్వగా అందులో కిలగాడ కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థిని అరిసెల శిరీష 530 మార్కులు సాధించి మండలం లోమొదటి స్థానంలో నిలిచారు.మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల 1 కె. కుసుమ 487 పనసపుట్ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల వంతల సావిత్రి లుమండలంలో ద్వితీయ స్థానంలో నిలువగా మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల 1 వెంగడ .చక్రి 475 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచి పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో పట్టు సాధించారు.కిలగడ కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థిని సిరిసం మండలంలో మొదటి స్థానం నిలవడంతో పలువురు అభినందించారు.మండలంలో 402 మంది విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు హాజరుకాగా 360పరీక్షలు ఉత్తీర్ణత సాధించగా 42 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయారు.ఏది ఏమైనప్పటికీ రాష్ట్రంలో బాలికలు అగ్రస్థానంలో నిలువగా మండలంలో సైతం మొదటి ద్వితీయ స్థానంలో బాలికలు నిలిచి మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకుని వచ్చారు ఆయా పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

దేశవ్యాప్తంగా కమల వికాసం

విశాలాంధ్ర - అరకు : దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ హవా నడుస్తోందని, మన్యంలో కూడా ఈసారి బిజెపి జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ నాయకులు పలువురు వ్యాఖ్యానించారు. సోమవారం బీజేపీ ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత నామినేషన్ సందర్భంగా నగ రానికి చేరుకున్న వారు మాట్లాడుతూ మారు మూల గ్రామాల్లోనూ కమలం జెండాలు రెపరెప లాడుతున్నాయన్నారు. బీజేపీ గుర్తు ఏంటి అనగానే ఆదివాసీలు కమలం గుర్తు చూపిస్తు న్నారన్నారు. దేశంలోని మోడీ ప్రభంజనం అలా ఉందనీ, ఒకప్పుడు రెండే రెండు సీట్లు అంటూ ఎద్దేవా చేసిన వారంతా ఇప్పుడు ప్రధాని మోడీ ప్రభంజనం చూసి ముక్కున వేలేసు కుంటున్నారన్నారు. అరకు పార్లమెంట్ పరిధిలోని ఎంపీ అభ్యర్థిగా కొత్తపల్లి గీత బరిలో ఉన్నారు కాబట్టే మన్యంలో కూడా బిజెపి హవా నడుస్తోందన్నారు. ఆమె ఇప్పటికే 2014లో ఓ సారి ఎంపీగా పని చేశారనీ, బీజేపీ తరఫున ఇప్పుడు బరిలో ఉన్నారన్నారు. కొత్తపల్లి గీత కూడా ఈ సారి తాను కచ్చితంగా విజయం సాధించి అడవి బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపుతానని భరోసా ఇస్తున్నారన్నారు.

ముగ్గురి బహిష్కరణతో..

బీజేపీ పాలనంటే వ్యక్తిగత పాలన కాదనీ.ఏం చేసినా పాలనా పరమైనదే చేస్తుందన్నారు. ఎవరివకి వారు నిర్ణయాలు తీసుకునే అధికారం అక్కడ ఉండదన్నారు. వాస్తవానికి ఇటీవల అరకు పార్లమెంట్ పరిధిలో ముగ్గురు నేతల్ని ఆ పార్టీ బహిష్కరించిందనీ గుర్తు చేశారు. పార్టీలో క్రమశిక్షణ ఉల్లంఘించడంతో ఆ పార్టీ పెద్దలు నిమ్మక జయరాజ్ సహా ఇద్దరిపై చర్యలు తీసుకోవడం పై హర్షం వ్యక్తం చేశారు.

చలివేంద్రము ఏర్పాటు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : మండుతున్న ఎండలు వడగా డ్పులను దృష్టిలో పెట్టుకుని మండల కేంద్రం రేకపల్లి సెంటర్లో, తహసీల్దార్ మౌలానా పాజిల్ ఆధ్వర్యంలో వీఆర్వోలు / కార్యాలయ సిబ్బంది సహకారంతో ప్రజలకు చల్లటి మంచినీరు / మజ్జిగ అందిం చుటకు గాను 'రెవిన్యూ చలివేంద్రము " ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్జీవోలు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి చల్లటి మజ్జిగ ఏర్పాటు చేయుటకు మరిన్ని చలివేంద్రములు ఏర్పాట్లు చేయుటకు మానవతా దృక్పథంతో తమ యొక్క సహాయ సహకారములు అందించవలసిందిగా ఆయన కోరారు.

నాలుగవ రోజు ఐదు నామినేషన్లు

అరకు అసెంబ్లీ ఆర్.ఓ, ఐటిడిఏ పి.ఓ. అభిషేక్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజక వర్గం అభ్యర్థు లుగా ఐదు నామినేష్లను దాఖల య్యాయని రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైసిపి అభ్యర్థి రేగం మత్స్యలింగం రెండు నామినేషన్లు, వైసిపి డమ్మీ అభ్యర్థిగా రేగం చాణిక్య ఒక నామినేషన్ దాఖలు చేసారన్నారు. బి ఎస్పీ అభ్యర్థి లకే రాజారావు ఒక నామినేషన్ స్వతంత్ర అభ్యర్థి మొగలి చంద్ర కళ ఒక నామినేషన్ పత్రాన్ని సమర్పించారనీ చెప్పారు.

వారపు సంతలో ప్రచారం నిర్వహిస్తున్న వైసీపీ అభ్యర్థి విశ్వేశ్వర రాజు

విశాలాంధ్ర - చింతపల్లి : మండలంలోని అన్నవరం వారపు సంతలో వైకాపా అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజు సోమ వారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలసి భారీ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎంపీపీ అనూష దేవి, ఆ పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి లతోపాటు వైస్ ఎంపీపీ లు, వివిధ పంచాయతీలకు చెందిన సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మాజీ వైస్ ఎంపీపీలు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు,

రంపచోడవరంలో 95 శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర - రంపచోడవరం : ఇటీవల జరిగిన పది పరీక్షలు లో 764 మందికి గాను 720 మంది ఉత్తీర్ణత సాధించి 95 శాతం మంది విద్యార్థినీ విద్యార్థులు పాస్ అయ్యారు. అందులో రంపచోడవరం గవర్నమెంట్ హై స్కూల్‌కు చెందిన పి.దీపికా నాగ సత్య 587 మార్కులతో మండలంలో ప్రథమంలో నిలవగా సీతపల్లి ఏపిఆర్ స్కూల్‌కు చెందిన సాయి దీపిక 534 మార్కులతో ద్వితీయంగా నిలిచింది. మునురు మిల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాల నుంచి 534మార్కులు సాధించిన పి రామన్న దొర తృతీయ స్థానంలో నిలిచారు. రంపచోడవరం మండలంలో అన్ని యాజమాన్యం ల నుంచి 764 మంది పరీక్షలు కు హాజరు కాగా అందులో 720 మంది ఉత్తీర్ణ త సాధించారు

ఉత్తమ ప్రతిభ కనబరిచిన సత్య భానుప్రియ

విశాలాంధ్ర - పెదబయలు : మండలం లో గల పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పెదబయలు మండలానికి సంబంధించి మొత్తం 606 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుగా కాగా 572 మంది విద్యా ర్థులు ఉత్తీర్ణులైనరు 35 మంది విద్యార్థులు పెయిలయ్యారని 91.93%ఉత్తీర్ణత చెందారని స్థానిక ఎటిడబ్ల్యూఓ స్వర్ణలత తెలిపారు మండల ంలో మొదటి ర్యాంకు సెంటెన్స్ పాఠశాలకు చెందిన సత్యభానుప్రియ 567 మార్కులు ద్వితీయ ర్యాంకు గురుకులం బాలురు పాఠశాల విద్యార్థి జి విజయ్ కుమార్ 559 లను అభినందించారు మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు గుమ్మ పుష్ప జోసెఫ్, కృష్ణారావు స్వర్ణలత అభినందనలు తెలిపారు.

పసుపుమయమైన కురుపాం.. భారీ జనంతో జగదీశ్వరి నామినేషన్

విశాలాంధ్ర - కురుపాం : భారీ జన సమూహం తో ర్యాలీ గా వెళ్లి ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి వి.వెంకట రమణకు రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్, నియోజక వర్గ సమన్వయకర్త పొట్నూరు వెంకట నాయుడుతో కలిసి అందజేశారు. ఆదివారం ఉదయం నుంచి ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరి నామినేషన్ కార్యక్రమం తో కురుపాం నాయకులు కార్యకర్తలు తో ఊరంతా పసుపు మాయమైపోయింది. పార్టీ కార్యాలయం నుంచి కోట దుర్గా దేవి ఆలయం వెళ్లి పూజలు నిర్వహించారు. అక్కడ నుంచి భారీ ర్యాలీగా అత్యధిక జనాభా తో ర్యాలీ తహశీల్దార్ కార్యాలయం వరకు చేపట్టారు. బహిరంగ సమావేశం లో ఆమె మాట్లాడుతూ మీ ఇంటి ఆడపడుచు గా రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓటు వేసి ఆశీర్వదించాలని, అలాగే ఎంపీ ఓటు కమలం గుర్తు పై వేసి కొత్త పిల్లి గీత ను ఆశీర్వదించండని కోరారు.నియోవర్గ దీర్ఘకాలిక సమస్యలు ఎక్కడలేని ను గొంగలి అక్కడే అన్నట్లు జనాల్ని వెక్కిరిస్తూ ఉన్నాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనతి కాలంలోనే నియోజక వర్గ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ మాట్లాడుతూ నియోజక వర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్య నిర్వాహక కార్యదర్శి దత్తిలక్ష్మణరావు మాట్లా డుతూ నేటి నుంచి జగదీశ్వరి గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేద్దామని, ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరి అఖండ విజయం ఏకైక లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. బిజెపి నాయకులు నడుకూరు ధూళి కేశవరావు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి కండ్లకు మల్లేశ్వరరావు, నాయకులు డొంకాడ రామక్రిష్ణ, కోలా రంజిత్ కుమార్,బిడ్డిక పద్మావతి, తమ్మయ్య, పువ్వుల లావణ్య, ఐదు మండలాల కన్వీనర్లు, నాయకులు కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు.

విజయ్ చంద్రకు ఘనస్వాగతం పలికిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర - సీతానగరం : టీడీపీఅధినేత చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆదివారం విజయవాడలో బి- పారం తీసుకున్న టీడీపీ ఎంఎల్ఏ అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర సోమవారం నియోజక వర్గంకు వచ్చిన సందర్భంగా అతనికి సీతానగరం మండలకేంద్రంలో హనుమాన్ కూడలివద్ద ఘనస్వాగతం పలికారు. స్తానిక శ్రీఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీవిఘ్నేశ్వర స్వామి ఆలయంలో, శ్రీషిర్డీసాయి ఆలయంలో పూజలు నిర్వహించారు.ఆయనకు మంచి జరిగి ఎంఎల్ఏ గెలివాలని టీడీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని పూజలు చేయించి, ఆశీస్సులను అందజేసారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా గెలిచేందుకు, మరియు ఆయనకు భగవంతుడు నిండునూరేళ్ల ఆయురారోగ్యాలను ఇవ్వాలని కోరుతూ కూడా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలోమూడు మండలాల టీడీపి నాయకులు పెంట సత్యంనాయుడు, రౌతువేణుగోపాల నాయుడు, బోనుదేవీ చంద్ర మౌళి, గొరజాన చంద్రమౌళి, మజ్జి వెంకటేష్, పెంకి వేణుగోపాల్, రామ్మోహన నాయుడు,గొట్టాపు వెంకటనాయుడు, బార్నాల సీతారాం, దాలినాయుడు, బడే గౌరునాయుడు, కొలామధు, ఎస్ భాషా, సాల హరి, దామినేని భాను ప్రసాద్, బొమ్మినాయిని లక్ష్మణరావు, తెంటు వెంకట అప్పల నాయుడు, అరవింద్, సోమిరెడ్డి రమేష్, పారినాయుడు, బొంగుభాస్కరరావు,రెడ్డి సింహాచలం నాయుడు, సత్తెన్న,బుడితి శ్రీను, సబ్బాన శ్రీను, గొట్టాపు అప్పారావు, తేరేజమ్మ గరికయ్య,వాకాడ పారినాయుడు, బూరాడ చిరంజీవి, తెంటురామారావు, బలగ శ్రీనివాసరావు, శంకరరావు,రమేష్, కొల్లి సురేష్,ఉడమల సూర్య నారాయణ, భాస్కరరావు, కె.రామకృష్ణ నాయుడు, జక్కుఫకీరునాయుడు, మఠ్రాపు సత్యనారాయణ, నీరస జ్యోతి చంద్రశేఖర్, పైలనాగభూషణరావు, గాజాపు తాతబాబు, బర్ల వెంకటరమణ, ధనంజయ, వాసు, తేలు తిరుపతి, జగన్నాధం, ఎన్ సతీష్, వంజరాపు గుంపస్వామి, తేలుశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రామవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని రామవరం గ్రామంలో సోమవారం నాడు ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారంను పార్వతీపురం వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావులు నిర్వహించారు. గ్రామంలోని గడప గడపకు వెళ్ళి ప్రజలను కలిసి అందరికీ మేలు చేసిన వైఎస్ఆర్సీపీ అదినేత వైయస్ జగన్మోహన్రెడ్డికు మరో అవకాశం ఇవ్వాలని, అందరూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీ చేయుచున్న తమను గెలిపించాలని అభ్యర్థించారు. తాను చేసిన అభివృద్ధిని చూసి రెండోసారి తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.గ్రామంలో ఆయనకు ఘనస్వాగతం పలికి,మహిళలు హారతులు ఇచ్చి ఆశీర్వా దములను అందజేసారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, జెడ్పీటీసీ మామిడిబాబ్జీ, పోల ఈశ్వర నారాయణ, కె రత్నాకర్, పోల సత్యనారాయణ, రెడ్డి సూర్యనారాయణ, తవిటి నాయుడు, బురిడి సూర్యనారాయణ, కూర్మారావు,కురమాన శ్రీను, ఎస్ కిరణ్,రాధాక్రిష్ణ, బొంగు తిరుపతిరావు, ఎస్ తిరుపతిరావు, రెడ్డి అప్పలనాయుడు, ముకుంద తదితరులతో పాటువివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈనెల 24న నామినేషను కార్యక్రమంకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

భారీ ర్యాలీగా కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి పగ్గన్ సింగ్ కులస్తేతో కలిసి తరలివచ్చిన ఎంపీ అభ్యర్థి గీత

విశాలాంధ్ర - పార్వతీపురం : అరకు పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థిగా కొత్తపల్లి గీత కేంద్ర గ్రామీణ అభివృద్ధి సహాయశాఖ మంత్రి పగ్గన్ సింగ్ కులస్తేతో కలసి భారీ ర్యాలీతోసోమవారం నామి నేషన్ కార్యక్రమానికి తరలివచ్చారు పార్వతీపురం పాత బస్టాండ్ నుండి బిజెపి,టిడిపి, జనసేన నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభి లాషు లతో పార్వతీపురం పట్టణంలోని పురవీదుల గుండా జిల్లా కలెక్టర్ కార్యాలయంకు చేరుకున్నారు. మేళ తాళాలతో తప్పెటగుళ్ళతో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీజేపి జిల్లా అధ్యక్షుడు ధ్వారపురెడ్డి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ జగదీష్, టీడీపి అభ్యర్థులు విజయ్ చంద్ర, సంధ్యారాణి,జయకృష్ణ,మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు, జనసేన నియోజక వర్గ ఇంచార్జి అడారు మోహనరావు, సురగాల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జీడి రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - కురుపాం : పోటీ చేసే అభ్యర్థు ల్లారా జీడిపంట నష్టం గురించి ఆదుకునే శాశ్విత చర్యలు కోసం మీరు ఏం చేస్తారో తెలపాలి. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలుడితో అప్పల నాయుడు డిమాండ్. గత నాలుగు సంవత్సరాలుగా గిరిజనులకు జీవన ఆధారమైన జీడిపంట పువ్వు దశలో తేనె మంచు పడటంతో పువ్వు పూర్తిగా మాడిపోతుంది. అలాగే చెట్లు కూడా చెట్టు మీద పురుగు మరియు తగినన్ని వర్షాలు లేక చెట్లు చనిపోతున్నాయి. తోటలో ఉన్న తుప్పలు డొంకలు తొలగించడానికి సుమారు ఎకరాకు 13 నుంచి 15000 ఖర్చు చేస్తున్న పంట కలిసి రాకపోవడంతో గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.ఎన్నికల ముందు వివిధ పార్టీలు ప్రజల కోసం ఏవేవో హామీలు ఇస్తున్నాయి. వాగ్దానాలు చేస్తున్నాయి. అదే సందర్భంలో స్థానిక శాసనసభ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులారా గిరిజనులకు ప్రధానమైన జీవనాధారమైన జీడి,మామిడి పంట నష్టాలనుంచి వారిని ఆదుకోవటానికి మీరేం చేస్తారో తెలపాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మీకు విజ్ఞప్తి చేస్తుంది.ఒకప్పుడు ఉద్యానవన శాఖ పంట సీజన్ సమయంలో నష్ట నివారణ చర్య చేపట్టుటకు వివిధ ఎరువులను, పురుగుమందులను సరఫరా చేసేది. గిరిజన రైతులకు మేలు రకం విత్తనాలు ఇచ్చి మేలుకవులు కూడా నేర్పేది. కానీ నేడు ఉద్యానవన శాఖ జాడ కనిపించట్లేదు. జీడి మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోటీ అభ్యర్థులు ఏ విధమైన శాశ్విత చర్యలు చేపడతారో తెలపాలని అప్పలనాయుడు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు కొండంగి లింగరాజు, మండంగి రాజేశ్వరరావు,భాస్కరరావు, బంగారు రంగారావు,సుజాత, పార్వతి,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి ఫలితాల్లో మాదలింగి విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - కొమరాడ : సోమ వారం ఉదయం 11గంటలకు పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో విడుదలయ్యే అందులో భాగంగా కొమరాడ మండలం మాదలింగు పంచాయతీ జడ్పీహెచ్ స్కూల్లో చదివిన విద్యార్థులు మండలంలో మొదటి స్థానం నిలిచారు మండల విద్యాశాఖ అధికారి జై నారాయణస్వామి పత్రిక విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం మండల పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండలం లో మొత్తం 12 ప్రభుత్వ పాఠశాల నుండి 508 మంది విద్యార్థులు పరీక్ష రాశారు అందులో 489 మంది విద్యార్థులు పాసైనట్లు తెలిపారు. 19 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయినట్లు .మండల ంలో మదలింగి జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి అత్యధిక మార్కులు సాధించి తెర్లి సాహితీ 586/600 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. అదే పాఠశాల నుంచి హేమంత్ కుమార్ పాండా 586/600 మార్కులు సాధించి దిద్దిస్తానంలో నిలిచారు. ఈ సంద ర్భంగా ఉత్తమ మార్కుల సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

వ్యాధులు ప్రబలకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - బెలగాం : వ్యాదులు ప్రబలకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. పార్వతీపురం మండలం బాలగుడబ గ్రామాన్ని సోమవారం ఆయన పర్యటించారు. జ్వరాలు, వ్యాదులు ప్రబల కుండా గ్రామంలో వైద్య సిబ్బంది చేపట్టిన నివారణ కార్యక్రమాలను పర్యవేక్షణ చేశారు. ఫీవర్ సర్వలెన్స్ ద్వారా జరిపిన నిర్ధారణ పరీక్షలు, వాటి నివేదికలు పరిశీలించారు. దీర్ఘకాలిక రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిశీలన చేశారు. అనంతరం సిబ్బందితో కలిసి ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను పరిశీలించి, అవసరమైన ప్రదేశాల్లో దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. జ్వర నిర్ధారణ పరీక్షలు, మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి దనుంజయరావు, సూపర్ వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది శ్రీధర్, జగదీష్, రామలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పదిలో ఫస్ట్ కీర్తన...

విశాలాంధ్ర - పాలకొండ : పట్టణ పరిధి బోణంవీధికి చెందిన మండల. కీర్తన రవీంద్ర భారతి స్కూల్‌లో చదువుతూ పదవతరగతి పరీక్షలలో టౌన్ ఫస్ట్ 600 మార్కులకి గాను. 591. సాధించింది పట్టణానికే ప్రథమ విద్యార్థిగా నిలిచింది.తండ్రి మండల. కిరణ్ ఆర్మీ ఉద్యోగి కాగా,తల్లి ఓ ప్రైవేట్ స్కూల్‌లో, ఉపాధ్యా రాయులిగా పనిచేస్తున్నారు.

దేవీపట్నం మండలంలో పది విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - దేవిపట్నం : ఇటీవల జరిగిన పది పరీక్షలు లో దేవీపట్నం మండలం నుంచి నాలుగు పాఠశాల లకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు 167 మంది పరీక్షలు కు హాజరు కాగా 165 మంది ఉత్తీర్ణత సాధించి మన్యంలోనే వికచించిన విద్యా కుసుమాలుగా ఘనత సాధించారు. దేవీపట్నం మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవీపట్నం నుంచి 23మంది విద్యార్థినీ విద్యార్థులు పది పరీక్షలకు హాజరు కాగా 22మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ పాఠశాల నుంచి కె సిద్దార్ద 495మార్కులతో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి గా నిలిచారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందుకూరు పేట నుంచి 58మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 58 మంది ఉత్తీర్ణత సాధించారు. అందులో 571 మార్కులతో గొర్రెల లోకేష్ అత్యధిక మార్కులు సాధించారు. దామనపల్లి ఆశ్రమ బాలికొన్నత పాఠశాల నుంచి 62 మంది విద్యార్థినీలు పరీక్షలు కు హాజరు కాగా 62మంది ఉత్తీర్ణత సాధించారు అందులో కారం జాహ్నవి 529 మార్కులతో పాఠశాల లో ప్రథమం గా నిలిచింది. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల కొత్త వీధి నుంచి 24మంది పరీక్షలు కు హాజరు కాగా 22మంది ఉత్తీర్ణ త సాధించారు. అందులో ఎస్ కె జానీ 490మార్కులతో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా నిలిచారు. ఇదిలా ఉండగా మండ లంలో నాలుగు పాఠశాలల నుంచి విద్యార్థినీ విద్యార్థులు పది పరీక్షలకు హాజరు కాగా అందులో ఇందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వరసగా గొర్రెల లోకేష్ (571) అయినాల సాయి శ్రీ వల్లీ (561) బట్ట సత్య శ్రీ (528) మార్కులతో మండలానికే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యా ర్థులుగా మిగిలారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యాల రావను ఏజన్సీ విద్యాశాఖాధికారి వై.మల్లేశ్వరరావు మండల విద్యాధికారి ఎస్ బాలుదొర లు అభినందించారు.

స్థాపితం : 1952
విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
విశాలాంధ్ర దినపత్రికకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈ కింది తెలపబడిన మండలాలకు విలేకరులు కావలెను. విశాలాంధ్రలో జర్నలిస్టుగా పనిచేయాలన్న ఆసక్తి గల వారికి అవకాశం కల్పించబడును.
కావాల్సిన ప్రాంతాలు :
డుంబ్రిగుడ, కొయ్యూరు
సంప్రదించవలసిన నెం : యర్రయ్యరెడ్డి
7989138129,7386603589

మన్యంలో కుంభవృష్టి వర్షం

వేసవితాపంతో అల్లాడిన ప్రజానీకానికి ఊరట.

విశాలాంధ్ర - చింతపల్లి : మన్య ప్రాంతంలో సోమవారం కుంభవృష్టి వర్షం కురిసింది. గడచిన రెండు మూడు నెలలుగా వేసవి తాపంతో అల్లాడిన మన్యవాసులు సోమవారం కురిసిన ఎడతెరిపిలేని కుంభవృష్టి వర్షంతో ఊరట చెందారు. ఈ కుంభవృష్టి వర్షం కారణంగా మన్యంలోని పంట పొలాలు చెరువులను తలపించాయి, వలసపు నీరు ఏరులై పాడడంతో మురుగు కాలువలలో పేరుకుపోయిన చెత్త లోతట్టు ప్రాంతాలకు కొట్టుకుపోయి మురుగు కాలువలు శుభ్రపడ్డాయి. కొన్ని రోజులుగా మన్యంలో 35 డిగ్రీలకు మించి పగటి ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడంతో ఉక్క పోతలతో ఉక్కిరి బిక్కిరైన మన్యప్రాంత ప్రజానీకం సోమవారం కురిసిన కుంభవృష్టి వర్షంతో సేదతీరారు. అటు పంట పొలాలలోనూ పుష్కలంగా వర్షపు నీరు చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పదవ తరగతి ఫలితల్లో సత్తా చాటిన పలు పాఠశాలల విద్యార్థులు

విశాలాంధ్ర - జి.మాడుగుల : మండల కేంద్రానికి చెందిన షేక్ చిన్న రహిమాన్, చోటి దంపతుల కుమారుడు రసూల్ అనకాపల్లి జిల్లా నర్సీపట్నం డాన్ బాస్కో పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో 564 మార్కులు సాధించాడు. సోమవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో 600 మార్కులకు గాను 564 మార్కులు సాధించిన రసూల్ ఉత్తమ విద్యార్థిగా నిలిచాడు. దీంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు రసూల్‌ను అభినందించారు.

సీతానగరం : మండలంలోని మార్చినెలలో జరిగిన పదిపరీక్షలలో మంచి ఫలితాలు సాధించడంపట్ల మండల అధికారులు హర్షం వ్యక్తంచేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు, సూచనలు మేరకు మండలంలోని ఉన్నత పాఠశాలలను జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బి.సత్య నారాయణ, ఎంపిడిఓ ఈశ్వరరావు, ఎంఈఓలు నూరి దేముడు, వెంకటరమణ, ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, ఏఓ అవినాశ్, పరిపాలన అధికారి ప్రసాద్ లు వారానికి రెండు సార్లు ఉన్నత పాఠశాలలను సందర్శించి పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేయడంతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది నిరంతర కృషి వల్ల మంచి ఫలితాలు సాధించారు. నిడగల్లు, ఆర్ వెంకమ్మపేట, మరిపివలస, జోగమ్మపేటలోని కేజీబీవి, సాంఘీక సంక్షేమశాఖ గురుకుల పాఠశాల, ప్రతిభ ఉన్నత పాఠశాలలు శతశాతం ఫలితాలు సాధించాయి. మిగిలిన ఉన్నత పాఠశాలలయిన గాదెలవలసలో 116 మందికి 112 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈపాఠశాలలోని బి. దినేష్ 580 మార్కులు, సిహెచ్ మౌనిక 572మార్కులు సాధించినట్లు హెచ్ ఎం మూడడ్ల శంకరరావు తెలిపారు. బూర్జ ఉన్నత పాఠశాలలో 73 మందికి 70మంది ఉత్తీర్ణత సాధించారు. సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 76మందికి గాను 75మంది ఉత్తీర్ణత సాధించారని హెచ్ ఎం ఇళ్ళా ప్రసన్నలక్ష్మి తెలిపారు. తమపాఠశాలలో హేమంత్ కుమార్ 551 మార్కులు సాధించినట్లు చెప్పారు. మండలంలోని గాదెలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బి.దినేష్ 580మార్కులు,జోగమ్మపేట ప్రతిభ పాఠశాలలో కె. అఖిల్ అభిరామ్ 580 మార్కులు సాధించి ముందంజలో ఉన్నటు తెలిపారు. ఇదిలాఉండగా మండలంలో ఉన్నఏకైక ప్రైవేటు పాఠశాల హోలీ క్రాస్ స్కూలులో 18మంది విద్యార్దులకు 18మంది ఉత్తీర్ణత సాధించారని, శతశాతం ఫలితాలు సాధించినట్లు సిస్టర్ నీలిమ గ్రేస్ బిలంగ్ తెలిపారు. ఈ పాఠశాలలో ఎం.గౌరీశ్వరి 577మార్కులు, ఎన్ హర్షిత 566మార్కులు, పి.హేమంత్ 55 మార్కులు సాధించారని సిస్టర్ నీలిమ గ్రేస్ తెలిపారు. మండలంలో పది ఫలితాల్లో మంచి ఫలితాలు రావడం పట్ల హెచ్ఎంలు మూడడ్ల శంకరరావు, మరడాన శివున్నాయుడు, వోలేటి తవిటినాయుడు, ఇళ్లా ప్రసన్నలక్ష్మి, పెంట రామకృష్ణ, జివిరమణ, కె.ఈశ్వరరావు, పోల వెంకటనాయుడు, జొన్నాడ సంధ్యలు హర్షం వ్యక్తంచేశారు. ఉత్తమ పలితాలు, ఉత్తమమార్కులు సాదించిన విద్యార్థులను వారు అభినందించారు.మండలంలోని మరిపివలస ఎస్సీ బాలికల వసతి గృహంలో ఆరుగురు విద్యార్థులకు ఆరుగురు విద్యార్థులు,బూర్జ బిసి బాలురవసతి గృహంలోశతశాతం ఫలితాలు సాధించినట్లు ఆయా వసతి గృహాల వార్డెనులు జీవీస్ గౌరీశ్వరీ, సాంబయ్యలు తెలిపారు.వారిని జిల్లా అధికారులు అభినందించారు. ఇదిలా ఉండగా పార్వతీపురం మన్యంజిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానాన్ని సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి పగడాలమ్మలకు మండల అధికారులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల యూనియన్ నాయకులు, హెచ్ఎంలు అభినందనలు తెలిపారు.

మారేడుమిల్లి : నేడు విడుదలయిన పదవ తరగతి పరీక్ష ఫలితల్లో మారేడుమిల్లి స్థానిక గురుకుల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. సత్యవేణి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. మారేడుమిల్లి గురుకుల పాఠశాల చరిత్ర లో 100%ఫలితాల తో పాటు పరీక్ష కు హాజరయిన 82మంది విద్యార్థులు ప్రథమ శ్రేణి లో ఉత్తీర్ణత సాధించినందుకు గర్వం గా ఉందన్నారు. మొదటి 6ర్యాంక్ లు తమ పాఠశాల విద్యార్థుల కు రావడం తో ఆనందం గా ఉందనిన్నారు.మండల ప్రథమ స్థానం తర్రా ఈశ్వర్ శ్రీ సాయి 549 మార్కులు, ద్వితీయ స్థానం తుంబుదు సురేష్ రెడ్డి 541 మార్కులు, తృతీయ స్థానం కారం లక్ష్మి రాఘవులు దొర 540 మార్కుల తో ర్యాంక్ లు సాధించారని ఈ సందర్భంగా తెలియ జేశారు. వైస్ ప్రిన్సిపాల్ సి ఎచ్. రత్న శ్రీ ప్రిన్సిపాల్ ని ఉపాధ్యాయులను అభినందించారు.

గంగవరం : టెన్త్ పరీక్షల్లో వేములవ గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన వేముల కావ్య శ్రీ మండల స్థాయిలో 555 మార్కులతో టాపర్‌గా నిలిచింది. అలాగే గంగ వరం గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన కే.సత్య ప్రసాద్ 517 మార్కులతో మండల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. గంగవరం గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన భూముల ధనుష్కాలత 500 మార్కులతో మండల స్థాయిలో తృతీయ స్థానం సాధించారు. గంగవరం పదవ తరగతి పరీక్షా కేంద్రంగా రాసిన నెల్లిపూడి కస్తూర్బా గాంధీ విద్యాలయం 97.3 7 శాతం, గంగవరం గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాల 98. 99 శాతం, గంగవరం గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల 100 శాతం, మోహనాపురం గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. మండల స్థాయిలో 251 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు రాయగా 243 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 8 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు.

కురుపాం : పదవతరగతి పరీక్షా ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి అందర్నీ ఔరా అనిపించారు. ఆదివారం విడుదల అయిన పదవతరగతి పరీక్ష ఫలితాలు లో మొత్తం 612 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవ్వగా 600 మంది విద్యార్థులు ఉత్తీర్ణులవ్వగా 12 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. అందులో 288 బాలురు కు 280 మంది బాలురు ఉన్నారు. 8 మంది బాలురు ఫెయిల్ అయ్యారు 324 మంది బాలికలు కు గాను 320 మంది బాలికలు పాస్ అయ్యారు 4 గురు బాలికలు ఫెయిల్ అయ్యారు. కురుపాంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల విద్యార్థిని వడ్డి.అనూష 586/600 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం లో నిలిచింది. మరియు ఎపి మోడల్ స్కూల్ కురుపాం విద్యార్థి వై.యోషిత 577 /600మార్కులతో ద్వితీయ స్థానంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కురుపాం వ్విద్యార్థి 575 మార్కులతో గ్రంధి కృపా జ్యోతి తృతీయ స్థానంలో నిలిచారు.మండల విద్యాశాఖ అధికారి ఎన్ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు టి.శంకరరావు, ప్రిన్సిపాల్ రామలక్ష్మి, ఉపాధ్యాయులు, ప్రముఖులు ఉత్తమ ఫలితాలు సాధించిన కురుపాం విద్యార్థులు ను అభినందనలు తెలిపారు.

ఎటపాక : మండల పరిధిలోని శ్రీ ఆదిత్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు నేడు విడుదలైన పదవతరగతి ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించి మరోసారి సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వెంకట్ మాట్లాడుతూ మా విద్యార్థులు నేడు విడుదలైన పదవతరగతి ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకు లు సాధించి పాఠశాల ఖ్యాతిని రాష్ట్ర స్థాయి లో నిలబెట్టారని అన్నారు.అందులో గాదె. రామ్ తేజ 571 మార్కులు చిచ్చడి. లోకేష్ 568 మార్కులు ,మొగిలి శిరీషా నాయుడు 561 సాధించి విజయ పాతాకాన్ని ఎగుర వేశారని మొత్తం 12 మంది విద్యార్థులలో 10 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని నూటికి నూరు శాతం రిజల్ట్ సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అలానే ఇంతటి ఘన విజయానికి ఎంతో శ్రమకోర్చిన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి, మాకు తోడ్పాటు నిచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలానే ఈ రోజు సాయంత్రం అభినందన సభను కూడా ఏర్పాటు చేయనున్నామని పాఠశాల డైరెక్టర్ వెంకట్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పదవతరగతిలో ప్రతిభ కనబరిచిన పలు పాఠశాలల విద్యార్థులు

మండలంలో టాపర్ గా నిలిచిన కొత్తూరు జడ్పీహైస్కూల్ విద్యార్థిని విశాలాక్షి

విశాలాంధ్ర - గరుగుబిల్లి : పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి సోమ వారం విడుదల చేసిన పరీక్ష ఫలితాలలో మండల కేంద్రంలోని శ్రీసాయి నికేతన్ హైస్కూల్, విద్యార్థులుతో పాటు కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా కొత్తూరు జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదివిన గుంట్రెడ్డి విశాలాక్షి 600 మార్కులకుగాను 568 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిందని ఉపాధ్యా యులు పేర్కొ న్నారు. అదే విధంగా ఇదే పాఠశాలలో చదివిన బి జ్ఞానేశ్వరి 541 మార్కులు, డి పవిత్రకు 536 మార్కులు వచ్చాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంట శ్రీరామమూర్తి, చందక శంకర్రావులు తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీసాయి నికేతన్ హైస్కూల్ నుంచి 10 మంది విద్యార్థులు పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కాగా మొత్తం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానో పాధ్యాయులు రొంపిల్లి ఉదయ్ కిరణ్ , కరస్పాం డెంట్ పక్కి సదాశివరావులు తెలిపారు. ఈమేరకు వాకాడ చరణ్ 566 మార్కులు, గుంట్రెడ్డి తరంగిణి 556 , గంట పవన్ కుమార్ 547, ఇజ్జురోతు హేమంత్ సాయి 545 మార్కులు సాధించారని పేర్కొ న్నారు. ఈమేరకు పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజ మాన్యం ప్రతినిధులు పెదిరెడ్డి శ్రీనివాసరావునాయుడు, పెద్దింటి శ్రీధర్, చిగురువలస లీలాప్రసాద్ లు అభినందించారు. అదేవిధంగా స్థానిక జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో 85 మంది విద్యార్థులు పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకాగా 83 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎల్ పాత్రుడు, ఉపాధ్యాయులు కల్లూరి రవీంద్రలు తెలిపారు. అదే విధంగా పట్నాన ధన్యశ్రీకి 561 మార్కులు వచ్చాయని తెలిపారు. 24 మంది విద్యా ర్థులకు 500 మార్కులు పైబడి వచ్చాయని తెలిపారు.

పాలకొండ : పాలకొండ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి ఫలితాలు ఘనంగా వచ్చాయి. ఎం సింగపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 48 విద్యార్థులకు గానూ 48మంది ఉత్తీర్ణత సాధించారు. పాలకొండ ప్రభుత్వ బాలికల పాఠశాలలో 98మంది విద్యార్థులు గానూ 84మంది ఉత్తీర్ణత సాధించారు. పాలకొండ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 103 మంది విద్యార్థులకు గానూ 75 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్తు బాలురు పాఠశాలలో 47 మంది గానూ 38మంది ఉత్తీర్ణత సాధించారు. చిన్న మంగలాపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 40 మందికి విద్యార్థులకు గానూ 35మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. తంపటాపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 46మంది విద్యార్థులకు గానూ 41మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. భాసూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 42మంది విద్యార్థులకు గానూ 40మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పాలకొండలో గిరిజన ఆర్.సీ.యం పాఠశాలలో 40మంది విద్యార్థులకు గానూ 40మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. చిన్న మంగలాపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుచున్న రాగోలు షర్మిల 548 మార్కులు సాధించి మండలంలో రెండో స్థానం పొందడంతో ఉపాధ్యాయులు గర్వపడుతున్నారు

మరణించిన ఉప సర్పంచ్‌కు ఆర్థిక భరోసా... ఆదుకున్న సర్పంచ్ అడప ప్రియాంక

విశాలాంధ్ర - జీకే వీధి : అల్లూరి జిల్లా జీకే వీధి మండలం,మొండిగెడ్డ పంచాయితీ మొండిగెడ్డ గ్రామంలో, మరణించిన ఉప సర్పంచ్, కుటుంబానికి వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం నుండి వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, అడపా ప్రియాంక, జీకే వీధి మండల ఎంపీపీ బోయిన కుమారి, సచివాలయం కన్వీనర్ కాంకిపాటి. ప్రసాద్, వెంకట్, లక్ష్మణ్, గ్రామస్తులు గబులంగి. పెద్దాబాయి,ఉప సర్పంచ్ బంగారయ్య, శంకరమ్మ, సత్తిబాబు, మత్స్యరాజు, ఎ.సత్తిబాబు, రామమూర్తి,చందు..గ్రామస్తులు పాల్గొన్నారు.

లెనిన్ 154వ జయంతి

విశాలాంధ్ర - బెలగాం : రష్యా కార్మిక రాజ్యం సాధించిన మార్క్సిస్టు మహోపాధ్యాయుడు విఐ లెనిన్ 154వ జయంతి సందర్భంగా పార్వతీపురం సుందరయ్య భవనంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు లెనిన్ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రమ దొపిడీ చేసిన అమెరికా సామ్రాజ్యవాదంకి వ్యతిరేకంగా కార్మిక, కర్షక పోరాటాలు జరుగుతున్నవని, ఈ నేపథ్యంలో పోరాటాలు ఉద్యమాలు పెంచటమే లెనిన్ కి నిజమైన నివాళని అమెరికాకు మోకరిల్లిన మోడిని, నిరంకుశ విధానాలను దాని పొత్తులో ఉన్న పార్టీలను ఓడించటమే ప్రజల కర్తవ్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఆర్. శ్రీదేవి, వి. ఇందిరా, మండలం పట్టణ నాయకులు బి. సూరిబాబు జి. వెంకటరమణ, రాములమ్మ పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా పడిన భారీ ఎండుచెట్టు

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం గుమ్మిరేవుల పంచాయతీ బోరుకులగొంది గ్రామంలో సోమవారం ఎండుచెట్టు రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. దీంతో రాకపోకలు స్తంభించాయి. అదే సమయంలో దారకొండ నుంచి గుమ్మిరేవుల వెళుతున్న ఆర్టీసి బస్సు గుమ్మిరేవుల వెళ్లి వస్తుండగా చెట్టు పడటంతో గంటల పాటు అక్కడే నిలిచిపోయింది. దీంతో నేలజర్త గ్రామానికి చెందిన వారు కట్టర్ సాయంతో పడిపోయిన చెట్టును తొలగించారు.

యూత్ ఐకాన్‌గా రవణి

ఓటరు అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ సూచన

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : భారతదేశం తరఫున అందుల క్రికెట్‌లో ఆల్ రౌండర్ అయిన వలసినేని రవణి ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొనేలా ఓటర్లను చైతన్య పరచాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలెక్టర్ ఛాంబర్‌లో కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రవణిని యూత్ ఐకాన్‌గా అభివర్ణిస్తూ, యువత ఓటింగ్‌లో పాల్గొనేలా చైతన్య పరచాలని, జిల్లాలో నిర్వహిస్తున్న స్వీప్ కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు. హుకుంపేట మండలంలోని రంగసింగి పాడు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన రవణి భీమిలి బీచ్ రోడ్‌లో గల చిన జీయర్ స్వామి ఆశ్రమంలో నేత్ర విద్యాలయంలో చదువుకుని ప్రస్తుతం హైదరాబాద్ లో ఇంటర్మీడియట్ చదువుతోంది. ఇటీవల ఇంగ్లండ్ లో జరిగిన అంతర్జాతీయ అంధుల క్రికెట్ పోటీలో ఆల్ రౌండర్‌గా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న రవణి, తనకు ఓటు హక్కు లేకపోయినప్పటికీ ఓటు హక్కు వినియోగం పట్ల ఓటర్లను చైతన్య పరుస్తున్న రవణిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. రవణితో పాటు ఆమె తల్లి చిట్టమ్మను కూడా కలెక్టర్ అభినందించారు.

అసంపూర్తి రహదారి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయండి

కొమ్మంగి కొండ రహదారిలో ఆటో బోల్తా ఒకరు మృతి కథనానికి స్పందించిన ఎంపీపీ అనూష దేవి

విశాలాంధ్ర - చింతపల్లి : కొండ రహదారిలో ప్రమాదం సంభవించి పనసల రామారావు మృతి చెందడం విచారకరమని ఎంపీపీ కోరాబు అనుష దేవి అన్నారు. కొమ్మంగి కొండ రహదారిలో ఆటో బోల్తా ఒకరు మృతి అనే విశాలాంధ్ర కథనానికి స్పందించిన ఆమె మృతుడు రామారావు కుటుంబ సభ్యులను, అదే ప్రమాదంలో గాయపడిన బాధిత కుటుంబాలను నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి లో పరామర్శించారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి, వారిని ఓదార్చి మనోధైర్యానిచ్చారు. ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి గాయపడిన బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.. ప్రమాద ఘటనపై చింతపల్లి ఎస్సైతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా మండలంలో కొమ్మంగి సహా ఎర్ర బొమ్మల పంచాయతీలోని కొన్ని రహదారులు ప్రమాద భరితంగా తయారయ్యాయి అన్నారు. ఆ రహదారి పనులను దక్కించుకున్న గుత్తేదారులు వాటిని అర్థంతరంగా నిలిపివేయడంతో నేడు ఆ రహదారులు అధ్వాన్నంగా తయారై ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత గుత్తేదారులు, అధికారులు స్పందించి ఆ రెండు పంచాయతీలలో ప్రమాద భరితంగా తయారైన రహదారుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె కోరారు.

పదిఫలితాల్లో పార్వతీపురం ప్రథమ స్థానం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం

విశాలాంధ్ర - పార్వతీపురం : పదవతరగతి ఫలితాల్లో పార్వతీపురం మన్యంజిల్లా వరుసగా రెండోఏడాది కూడా మొదటి స్థానంలో నిలిచి విజయ కేతనం ఎగురవేయడం పట్ల జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన ఫలితాల్లో 96.37 శాతంతో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. గత ఏడాది 87.47శాతంతో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. ఈఏడాది 10వేల64మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా,ఇందులో 4861 మంది బాలురు, 5203 మంది బాలికలుఉన్నారని చెప్పారు.8955 మంది విద్యార్థులు ప్రథమ స్థానం లోను, 854 మంది ద్వితీయస్థానంలోనూ, 255 మంది తృతీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించారు. జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలలో భాగంగా అనేక పాఠశాలలు శతశాతం ఫలితాలు సాధించగా , జిల్లా కేంద్రంలోని టిఆర్ ఎం ప్రభుత్వ పాఠశాల విద్యార్థి కె వి గౌతమి 591 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లాలో అమలు చేసిన "నా బడి నాకు గర్వకారణం" కార్యక్రమంతో మంచి ఫలితాలు సాధనకు దోహదం చేశాయి. ఈకార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులను ఉన్నత పాఠశాలలకు దత్తత అధికారులుగా నియమించడం జరిగింది. దత్తత అధికారులు వారంలో కనీసం రెండు సార్లు పాఠశాలను సందర్శించి విద్యార్థులలో విద్యా ప్రమాణాలు, భవిష్యత్తులో విద్యావకాశాలు, ఉన్నత అధికారులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోసం స్ఫూర్తిని కలిగించడం జరిగింది. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కల్పనా కుమారి, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ తో సహా అందరూ జిల్లా అధికారులు దత్తత అధికారులుగా ఉంటూ తమ పాఠశాలలను సందర్శిస్తూ ఉపాధ్యాయ బాధ్యతలతో పాటు వ్యక్తిత్వ వికాస నిపుణులుగా వ్యవహరించారు. వరుసగా రెండోఏడాది కూడా పార్వతీపురం మన్యంజిల్లారాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవడం పట్ల జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు.నాకు మొదటి ర్యాంక్ వచ్చినంత ఆనందంగా ఉంది. గొప్ప సంతృప్తినిచ్చింది" అంటూ ఆయన తెలిపారు.అందరి సమష్టికృషని, ఇందులో భాగస్వామ్యమయిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, దత్తత అధికారులు అందరికీ ఈ విజయం అంకితమన్నారు. ఇదే స్ఫూర్తి భవిష్యత్తులోనూ కొనసాగి జిల్లా ఆదర్శంగా నిలవాలని ఆకాక్షించారు. జిల్లా ప్రథమ స్థానంలో నిలిచినందుకు జిల్లా విద్యాశాఖాధికారి గార పగడాలమ్మ, జిల్లాఅధికారులు జిల్లా కలెక్టర్ ను కలిసి అభినందనలు తెలిపారు.

స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ట్రాన్సిజెండర్ అడ్డాకుల గీతారాణి...

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా ట్రాన్సిజెండర్ అడ్డాకుల గీతారాణి, ఆదివాసీ జెఎసి నాయకులు,ఆలికి నీలకంఠం తో కలిసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి వివి రమణ కు సోమవారం అందజేసారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలూ, గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ఏకైక లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

గోండ్వానా దండకారణ్య పార్టీ అభ్యర్థి నామినేషన్

విశాలాంధ్ర - సీతంపేట : ఐటిడిఏ అంబేద్కర్ భవనంలో ఎలక్షన్ కమిషన్ అధికారి కల్పనా కమారి తాసిల్దార్ మహేశ్వరరావుకు గోండ్వానా దండకారణ్య పార్టీ పాలకొండ నియోజకవర్గ అభ్యర్థి బిడ్డిక ఉమామహేశ్వరరావు తమ నామినేషన్ పత్రాలను అందించారు ఐటిడిఏలో ఇప్పటివరకు ఇద్దరు మాత్రమే నామినేషన్ వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి తరపు వారు ఐటిడిఏ లో మద్దతుగా కొంతమంది వచ్చారు.

దారాలమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పాపారావు అకాల మృతి

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం దారాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మాడుగుల పాపారావు తన స్వగ్రామం దారకొండ గ్రామంలో తుది శ్వాస విడిచారు. గత కొద్ది సంవత్సరాలుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం కాలం చేసారు. అంతరాష్ట్ర భక్తుల ఆరాధ్యదైవం శ్రీశ్రీ దారాలమ్మ తల్లి దేవాలయం కమిటీ చైర్మన్‌గా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2014 నుండి 2019 వరకు చైర్మన్ గా పని చేసారు. ఆయన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించే సమయానికి అమ్మవారి బ్యాంకు అకౌంట్ సున్నాగా ఉంది. పాపారావు చైర్మన్ అయిన తర్వాత అమ్మవారి ఆదాయం సుమారు 20 లక్షలు బ్యాంకు డిపాజిట్ చూపించారు. బంగారు ఆభరణాలు అతని ఆధ్వర్యంలోనే అమ్మవారికి చేకూరాయి. అప్పటి నుండి ఇప్పటి వరకు అమ్మవారి ఆదాయం రోజు రోజుకి పెరుగుతూనే ఉంది. 2019 ఎన్నికలలో ప్రభుత్వం మారిపోవడం తో ఆయన పదవీ కాలం ముగిసింది. అమ్మవారి గుడి చైర్మన్ గా గతంలో చాలా మంది పని చేసినప్పటికి పాపారావు హయాంలోనే అమ్మవారి ఆదాయం పెరిగింది.

ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష

విశాలాంధ్ర - బెలగాం : సురక్షిత ప్రసవాలే ధ్యేయంగా గర్భిణీల ఆరోగ్యానికై కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు అన్నారు. కొమరాడ, జియ్యమ్మవలస మండలాలకు చెందిన పిహెచ్సిల వైద్యాధికారులు, వైద్య సిబ్బందికి పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశాన్ని గిరిమిత్ర సమావేశ భవనంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ జగన్నాథరావు మాట్లాడుతూ గర్భిణీ నమోదు జరిగినప్పటి నుండి ప్రసవం జరిగేవరకు పూర్తిస్థాయి ఆరోగ్య పర్యవేక్షణ ఉండాలని, మొదటి త్రైమాసికంలోనే గర్భిణీల రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని తద్వారా త్వరగా వైద్య పరీక్షలు జరిపి హైరిస్క్ గర్భిణీలను గుర్తించ వచ్చని తెలిపారు. గర్భిణీ ఆరోగ్య తనిఖీల వివరాల స్పష్టంగా నమోదు చేయాలన్నారు. ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షల వివరాలు మాతా, శిశు సంరక్షణ కార్డులో పూర్తి స్థాయిలో నమోదు చేసి సంబంధిత పోర్టల్ లో ఆన్లైన్ చేయాలని, తద్వారా గర్భిణీల ఆరోగ్యాన్ని నిశితంగా పర్యవేక్షణ చేయవచ్చన్నారు. అసాధారణంగా గుర్తించిన పరీక్షల నివేదికలను బట్టి హైరిస్క్ గర్భిణిలను గుర్తించి, ప్రసవం పూర్తయ్యేవరకు సరైన వైద్యం అందజేస్తూ, పర్యవేక్షణ జరగాలన్నారు. పిహెచ్సిల్లో సాధారణ కాన్పులు జరిగేలా చూడాలన్నారు. కాన్పు తర్వాత శిశు ఆరోగ్య పర్యవేక్షణపై దృష్టి సారించాలన్నారు. బిడ్డ బరువు, టీకాలు, శ్వాస ప్రక్రియ తదితర వాటిపై నవజాత శిశువుల్లో పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రిజం 10 పక్కగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, శిశువులు, కిశోర బాలికల్లో రక్తహీనతగా ఉన్న వారిని గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వేసవి రీత్యా వడదెబ్బ, డీ హైడ్రేషన్ ప్రజల్లో అవగాహన కల్పించి, జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. జ్వరాలు గుర్తిస్తే వెంటనే నిర్ధారణ పరీక్షలు జరపాలన్నారు. సిబ్బంది సమన్వయంతో డ్రైడే పక్కగా నిర్వహించి దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను నిర్మూలించాలన్నారు. దీర్ఘకాలిక రోగులు, టిబి వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. ఎఫ్పిపి, ఆరోగ్య సురక్ష, కంటి వెలుగు కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు, ఆర్బీఎస్ కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఘుకుమార్, ఎఫ్పిపి ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంతిని వినోద్ కుమార్, ఎపిడిమియాలజిస్ట్ డాక్టర్ శ్రీధర్, డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి, డిపిఓ లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో బాలికలదే పై చేయి..జిల్లాకు తొమ్మిదో స్థానం

విశాలాంధ్ర - బ్యూరో పాడేరు : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లాకు రాష్ట్రంలో తొమ్మిదో స్థానం లభించింది. జిల్లా లో బాలురు 4958 మంది హాజరు కాగా 88.77 శాతం తో 4401 మంది పాసయ్యారు. బాలికలు 5865 మంది హాజరు కాగా 92.79 శాతం టీ 5442 మంది పాసయ్యారు. మొత్తం మీద 10823 మంది విద్యార్థులకు గాను 9843 మంది పాసయ్యారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 90.95 నమోదయింది. గతేడాతో పోలిస్తే 29.5 4 శాతం అధికంగా ఉత్తీర్ణత ఉత్తీర్ణులయ్యారు.

పది ఫలితాల్లో పురపాలక విద్యార్థులు విజయకేతనం

591 మార్కులతో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన టిఆర్ఎంఎం విద్యార్థిని గౌతమి

586మార్కులతో ఉత్తమ ప్రతిభ చూపిన కెపిఎం ఉన్నత పాఠశాల విద్యార్థిని కుసుమలత

విశాలాంధ్ర - పార్వతీపురంటౌన్/బెలగాం : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మన్యం జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. సోమవారం పదవ తరగతి పరీక్షా ఫలితాలు వెలువడగా తిరుమళ్ల రామ్మూర్తి బాలికల మున్సిపల్ ఉన్నత పాఠశాల నుంచి 90 మంది హజరు కాగా 70 మంది ప్రథమ స్థానంలో మిగతా వారు ఉత్తర్ణీత సాధించి నలుగురు పెయిల్ అవ్వగా ఆ పాఠశాలకు చెందిన కె. గౌతమి, 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించి జిల్లాలోనే ప్రథమురాలుగా నిలిచింది. అలాగే పట్టణంలోని కొత్తవలస కొత్తపోలమ్మ మున్సిపల్ ఉన్నత పాఠశాల నుంచి ఈ ఏడాది 172 మంది పరీక్షలకు హజరు కాగా 58 మంది మంది ప్రథమ స్థానంలోను, మిగతా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 6గురు ఫెయిల్ అవ్వగా ఆ పాఠశాల నుంచి వి. కుసుమలత 586 మార్కులు, డి. జాహ్నవి 574, పి. కావ్యశ్రీ 573, వి. భవన్ 573 మార్కులు సాధించినట్లు హెచ్ఎం అప్పలనాయుడు తెలిపారు. అలాగే డివిఎంఎం ఉన్నత పాఠశాల నుంచి 85 మంది హజరవ్వగా 61 మంది ప్రథమ స్థానం సాధించగా మిగతా వారు పాసవ్వగా 4గురు ఫెయిల్ అవ్వగా వివి తేజశ్విని, 579 మార్కులు సాధించినట్లు హెచ్ఎం గోవిందరావు తెలిపారు.

అడ్డతీగలలో 99శాతం ఉత్తీర్ణీత

విశాలాంధ్ర - అడ్డతీగల : మండలంలో ఇటీవల జరిగిన పది పరీక్షలు లో స్థానిక ఏ పి ఆర్ పాఠశాల కు 74మంది విద్యార్దులు పరీక్షలకు హాజరు కాగా 69మంది ప్రథమ స్థానంలోనూ 4గురు ద్వితీయ స్థానం లో ఉత్తీర్ణత సాధించగా ఒక విద్యార్థి పెయిల్ అయ్యారు. అందులో ముర్ల ప్రసాద్ రెడ్డి 543 మార్కులు రాగా ఏట్ల వీర వెంకట దుర్గా ప్రసాద్ రెడ్డి 533మార్కులు రాగా యాట్ల గణేష్ రెడ్డి 533 మార్కులు సాదించాడు వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.